457) శ్రీ

ప|| చాలు నిదే నావిరతి సకలసామ్రాజ్యము। నాలోనిపని యెంతైనా నాకు గలదు॥

చ|| వడబడి పరుడింఢ్లవాకిలి గాచే నేను। వడి నాలో హరియున్న వాకిలి గాచేను।
బడి నొకరి గొలిచి బహురాజ్యమేలేనేను। యెడ నామనోరాజ్యమింతా నేలేను॥

**************************************************************************************************



**************************************************************************************************

చ|| చేరి యొరులకు బనిసేసి యలసేనేను। సారె నాయోగాభ్యాసాన నలసేను।
అరసి నే నడుగగ నన్యులిచ్చేయీపులు। తారి పూర్వకర్మాదిదైవమే యిచ్చీని॥

చ|| అందు సంతోషమే ఫల మిందు సంతోషమే ఫల-। మందును మాయాకల్పిత మిందును మాయే।
అందు నిందు శ్రీవేంకటాధీశుడే కర్త। అందైతే బరతంత్రు డిందు నే స్వతంత్రుడ॥